ఈనాడు
ఎన్ఆర్ఐ

# డల్లాస్‌లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



డల్లాస్: అమెరికాలోని డల్లాస్‌లో భారత స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజా వద్ద జరిగిన ఈ వేడుకల్లో దాదాపు వెయ్యి మందికి పైగా ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు. ఎంజీఎంఎన్‌టీ బోర్డు డైరెక్టర్ షబ్నం మోద్గిల్ మహాత్ముడుకి పూలమాల వేసి నివాళులర్పించి ఈ వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన చిన్నారులు దేశభక్తి గీతాలను ఆలపించారు. ఎంజీఎంఎన్‌టీ ఛైర్మన్ ప్రసాద్ తోటకూర జాతీయజెండాను ఆవిష్కరించారు. నేవీ మాజీ కమాండర్ గవికుమార్, మేజర్ రాజ్‌దీప్ ఈ వేడుకలు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో ఎంఎజీఎంఎన్‌టీ బృందం ఎంవీఎల్ ప్రసాద్, మనహర్ మేఘాని, తైయాబ్ కుందవల, పీయూష్ పటేల్, బీ.ఎన్, బెనజీర్ ఆర్ఫీ, రెహమాన్, సూరి త్యాగరాజన్, జాక్ గోధ్వాని తదితరులు పాల్గొన్నారు.

